

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com



ఎన్నికలకు వేళ అయ్యింది. సిరిసిల్ల నేతన్న ..ఓటెయ్యడానికి సిద్ధమవుతున్నాడు. నేతన్నలను ప్రసన్నం చేసుకోవడానికి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు.. పార్టీల శ్రేణులు ఆ దిశగా ప్రయత్నిస్తున్నాయి. సిరిసిల్ల నియోజకవర్గంలో అభ్యర్థి విజయాన్ని శాసించే స్థాయిలో ఉన్న నేతన్నలు.. ఈ ఎన్నికల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించిన వర్గాలు కీలకం కానున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం...

- నవతెలంగాణ, సిరిసిల్ల

2లో...

నేతన్న కరుణిస్తేనే..
నేతల గెలుపు

- కార్మికులను ప్రసన్నం చేసుకునే పనిలో పార్టీలు నిమగ్నం
- చేసిన అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్ ప్రచారం
- జీవన ప్రమాణాల్లో మార్పు కోరుకుంటున్న ఓటర్లు

సిరిసిల్ల నియోజకవర్గంలో నేత కార్మికుల ఓట్లే సింహభాగం



కోడ్ కూసాకే దాడులు

- గతంలో కేసుల నమోదు నామ మాత్రమే.?

4లో...

- ఏండ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు

నిరంకుశ పాలనను అంతం చేయాలి

- తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం

8లో...



ఓడిపోతామన్న భయంతోనే సింగరేణి ఎన్నికలు వాయిదా..



- కేసీఆర్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి
- రామగుండం బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ - కోల్‌సిటీ/ గోదావరిఖని :

సింగరేణి కార్మికుల హక్కులను కాలరాసేలా సీఎం కేసీఆర్ కుట్ర చేస్తూ, ఓటమి భయంతో సింగరేణి ఎన్నికలను వాయిదా వేయించారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. కోర్టు చెప్పినా ఎన్నికలను నిర్వహించలేమని అధికారులతో కోర్టుకు విన్నవింపచేశాడ న్నాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే బొందలగడ్డలుగా మారిన ఈ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ మైన్‌లను ఓపెన్ చేయిస్తామని హామీ ఇచ్చారు. శనివారం రామగుండంలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో రేవంత్ మాట్లాడారు. సింగరేణి సీఎండీగా ఒక్క వ్యక్తినే కొనసాగిస్తూ సింగరేణి నిధులను మొత్తం దోచుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే నెరవేర్చలేదని మండిపడ్డారు.

అందరికీ సంక్షేమ పథకాలు ..

తాము అధికారంలోకి వస్తే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, గతంలో ఇచ్చినట్లుగా 9 రకాల రేషన్ సరుకులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామన్నారు.

రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా ఒకప్పుడు ఎంతో వెలుగు వెలిగిన రామగుండం ప్రస్తుతం సమస్యల గుండంగా మారిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం

మిగతా 2లో...

పాఠశాలల్లో ముందస్తు దీపావళి వేడుకలు

అర్విన్‌ట్రీ పాఠశాలలో..



నవతెలంగాణ - కరీంనగర్ : వాసుదేవ కాలనీలోని అర్విన్‌ట్రీ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు జరుపుకు న్నారు. విద్యార్థులచే అలంకరించబడిన దీపాలను అందంగా కూర్చి వేడుకను నిర్వహించారు. పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు, పాఠశాలల డైరెక్టర్ బి.విజయల్క్ష్మి దీపాలంకరణతో కార్యక్రమం ప్రారంభించారు.

మానేరులో..



కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో శనివారం ముందస్తుగా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రీన్ దివాళి వేడుకలు



కరీంనగర్ హనుమా న్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో గ్రీన్ దివాళి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా పూల తోరణాలు రంగురంగుల ముగ్గులు, దీపాలతో అందంగా అలంకరించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి దీపాలు వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో దీపావళి సంబరాలు



స్థానిక జ్యోతి నగర్‌లోని సాధన స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను పాఠశాల చైర్మెన్ సిహెచ్.శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్.నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థు లతో సాధన ఫ్యామిలీ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ వి.కుమార్ స్వామి, ప్రైమరీ హెచ్ఎం ఆర్.ధనలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారడైజ్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



నవతెలంగాణ - కొత్తపల్లి : రేకుర్తిలోనిపారడైజ్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మధు, ఏఓ కే.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ విద్యాసంస్థలలో



సెయింట్ జార్జ్ బ్లాక్ (సీబీఎస్ఈ) రేకుర్తి, విద్యానగర్ సంస్థలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెయింట్ జార్జ్, పారడైజ్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జిలు సంగీత, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓడిపోతామన్న భయంతోనే సింగరేణి ఎన్నికలు వాయిదా

(మొదటి పేజీ తరువాయి)



గోదావరిఖనిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రామగుండం అభివద్ధికి ఎంతో అవకాశం ఉన్నా ఇక్కడి ఎమ్మెల్యే అసమర్థత కారణంగా ఈ ప్రాంతం వెనుకబడిపోయిందన్నారు. తాను గెలిస్తే రామగుండం విద్యుత్ ఉత్పత్తి సంస్థను ఓపెన్ చేయిస్తానని హామీ ఇచ్చాడు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా నో బిహారీ నో బహరీ లాగా ఒక్క ఉద్యోగాన్ని బయటి వ్యక్తులకు ఇవ్వకుండా చర్య తీసుకుంటామన్నారు. రామగుండం కన్నా సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వెల్ లాంటి ప్రాంతాలు ఎంతో వెనుకబడి ఉన్నా ఇప్పుడు వాటి అభివద్ధి జరిగిందన్నారు. కేసీఆర్‌తో పనులు చేయించుకునే దమ్ములేక చందర్ ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ నియోజకవర్గాన్ని రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీగా మార్చి మరింత అభివద్ధి చేస్తానన్నారు. బుడిద దోపిడీ, కొలువుల దోపిడీ, బొగ్గు దోపిడీ, నిధుల దోపిడీ అన్ని దోపిడీలు ఆగిపోవాలన్నారు. కాళేశ్వర ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో స్థానికుల ఇళ్లు మునిగి పోయినా, తాగునీరు రాకపోయినా వారి గోడును ఎమ్మెల్యే పట్టించుకోలేదని, ఇప్పుడు ఓటుకు రూ. 10 వేలు ఇస్తామని మళ్లీ ఎన్నికలకు వస్తున్నారన్నారు. ప్రజలు దీనిని గమనించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంచి, ఇక్కడ ఈఎస్ ఐ ఆస్పత్రితో పాటు ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణం చేపడతామన్నారు.

తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వాలి : దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ ఉద్యమంలో కలిసి రావాలని ఆరోజు కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తే మేము ఎంతో కషి చేసిమని, కానీ తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. రామగుండంలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్‌సీఎల్ కంపెనీలను కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ ఎస్ కుట్ర చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆర్ ఎఫ్‌సీఎల్ ను తిరిగి ఓపెన్ చేయించడంలో వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ను గెలిపించాలని కోరారు. పదేళ్ల గడిచినా టీఎస్‌పీ ఎస్సీ ఏ ఒక్క ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు న్యాయం చేసేలా ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు.

రాక్షస పాలనను గద్దె దించాలి: వివేక్ వెంకటస్వామి

తెలంగాణలో ఉన్న రాక్షస పాలనను గద్దె దించాలని, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకటస్వామి అన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో తన తండ్రి పాత్ర ఎంతో ఉందన్నారు. దాదాపు రూ. 400 కోట్లు రుణం ఇప్పించి సుమారు లక్ష మంది ఉద్యోగులను రోడ్డున పడకుండా కాపాడమన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ రీ ఓపెనింగ్ కోసం తాను తీవ్రంగా కషి చేసి రూ. 10 కోట్లు రుణమాఫీ చేయించానన్నారు. స్థానికులకే ఆ సంస్థలో ఉద్యోగాలు రావాలని కొట్లాడితే స్థానిక ఎమ్మెల్యే, ఇతర నాయకులు వాటిని అమ్ముకున్నరని తీవ్రంగా విమర్శించారు. మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు.

నేతన్న కరుణిస్తేనే నేతల గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు అనగానే ఓటర్లు గుర్తుకొస్తారు అది సహజం. కానీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులకు మాత్రం సిరిసిల్ల నేతన్నలు గుర్తుకు వస్తారు. ఎందుకంటే వస్త్ర పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్లలో పవర్లూమ్ దాని అనుబంధ రంగాలలో పనిచేసే కార్మికులే అత్యధికంగా ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,48,798మంది ఓటర్లు ఉండగా అందులో సింహభాగం దాదాపు 80వేలకు పైగా నేత కార్మిక ఓటర్లే ఉన్నారు దీంతో ఎన్నికల సమయంలోనైనా సాధారణ సమయాల్లో నైనా నేతన్న సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలపైనే తక్షణం స్పందించే పాలక ప్రతిపక్షాలు ఈ వర్గాన్ని ప్రత్యేకంగా చూస్తాయి. సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం అంటేనే ఇప్పుడు రాష్ట్రమంతటా హాట్ సెగ్మెంట్. సిరిసిల్ల ప్రథమ శ్రేణి మున్సిపల్‌తోపాటు 5నియోజకవర్గాలతో కలిసి ఉన్న ఈ సెగ్మెంట్‌లో సిరిసిల్లలో అత్యధికంగాఉన్న నేత కుటుంబాలు మరమగ్గాలపై అద్దకం సైజింగ్ గార్మెంట్‌లపై అధిక సంఖ్యలో నేత కార్మికులు వారి పిల్లలు పనిచేస్తున్నారు. వారి ఓట్లను కైవసం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు.

నేతన్న పైనే నేతల దృష్టి

సిరిసిల్ల నియోజకవర్గంలో నేతల దృష్టి నేతన్నల పైనే ఉంది. ప్రతిసారి వారి ఓట్లు కీలకంగా మారడంతో ఎన్నికల్లో నేతలు వారి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. 2009లో తాను అడుగు పెట్టే సమయానికి నేతన్నల బలవన్మరణాలతో సంక్షోభంలో విషాద నిలయంగా ఉన్న సిరిసిల్ల కార్మిక క్షేత్రాన్ని ఎమ్మెల్యేగా, మంత్రిగా 15సంవత్సరాలు తారక రామారావు పాలించారు. దీంతో నేతన్నల బతుకుల్లో కొంత మార్పు వచ్చినట్లు కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ స్వతంత్ర అభ్యర్థులు నేతన్నల ఓట్లను తమ ఖాతాలో వేసుకోవడానికి అవసరమైన అస్త్రాలను సిద్ధం చేసుకుని ప్రచార పర్వంలోకి దిగుతున్నారు. నేతన్నల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలలో జరుగుతున్న అవకతవకలు, పక్కదారి పడుతున్న తీరును ఎవరికి లబ్ధి కలుగుతుందో వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు.

నేతన్నల వలసలు ఆగిపోయాయి

సిరిసిల్ల ప్రాంతంలోని నేతన్నలు 2008కి ముందు భీమండి, సూరత్ తదితర పవర్లూమ్ రంగప్రదేశాలకు వలసలు వెళ్లేవారు. ఆ తర్వాత వరుసగా మారుతూ వచ్చిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీరుతెన్నులతో వలసలు నిలిచిపోయాయి. అలాగే స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత జౌలిశాఖకు తానే మంత్రిగా ఉన్న స్థానిక శాసనసభ్యులు కే తారక రామారావు సిరిసిల్ల పవర్లూమ్‌కు ఆధారం కల్పించాలన్న లక్ష్యంతో క్రమ పద్ధతిలో తీసుకొచ్చిన మార్పులతో సిరిసిల్లకే ఇతర రాష్ట్రాల నుంచి వలసలు వచ్చే విధంగా సిరిసిల్ల ఎదిగింది. ఈ అభివృద్ధి ఫలాలనే ఓటర్ల ముందు ఉంచి తిరిగి సిరిసిల్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని కేటీఆర్ కోరుతున్నారు. అంతే కాకుండా బీఆర్ఎస్ శ్రేణులు ఇదే విషయాన్ని ఓటర్ల ముందుకు తీసుకు వెళ్తూ ప్రచారం చేస్తున్నారు. సిరిసిల్లలో బీద కుటుంబాల్లో మహిళలు ఇప్పటివరకు బీడీ పరిశ్రమపై ఆధారపడి ఉండగా బీడీ ఉత్పత్తి తగ్గిన క్రమంలో సిరిసిల్ల నేత మహిళలకు గార్మెంట్ పరిశ్రమ పార్కులో మహిళలకు ఉపాధి లభించే మార్గం ఏర్పాటు చేశారు. అయినా నేత కుటుంబాలలో ఇప్పటికే నిలువ నీడ, గూడు లేని నిర్భాగ్యులెందరో ఉన్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఆదాయం లేని పరిస్థితిలో ప్రస్తుతం నేతన్నలు మగ్గుతున్నారు. పార్టీలు ఏవైనా పాలకులు, ఎవరైనా నేతన్నల ఓట్లతో గెలిచిన నేతలు వారి జీవన ప్రమాణాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఉంది.

నవతెలంగాణ
3
కరీంనగర్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ వచ్చాక ఆరు గ్యారెంటీల అమలు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్



నవతెలంగాణ - వీణవంక

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని ఆ పార్టీ హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్, రామకృష్ణాపూర్, గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పులు కోలాటాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి ఎన్నికల్లో చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో వొడితల ప్రణవ్ స్వగృహంలో వీణవంక మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన 100మందికిపైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్ మధుకర్, దుర్గం భిక్షపతి, మునిగాల రాజు, బండారి రమేష్, రాపర్తి రవి, నంది పాట సమ్మయ్య, నేతకాని సంఘం మండల ఉపాధ్యక్షుడు బండారి రవి, పానుగంటి పరుశురాములు, పల్లె బుచ్చయ్య, కారుపాకల రాజయ్య, బండారి లక్ష్మయ్య, సజ్జనపు శ్రీనివాస్, దండవేణి పరుశురాములు, తదితరులు ఉన్నారు.

సౌత్ ఇండియా సైన్స్ డ్రామా పోటీలకు పారమిత పాఠశాల బృందం



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ - కరీంనగర్ : ప్రతి సంవత్సరం కేంద్ర సాంసకృతిక శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ వారు నిర్వహించే జిల్లా, రాష్ట్ర, ప్రాంతీయ, జాతీయ స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పారమిత హై స్కూల్ మంకమ్మతోట విద్యార్థి బృందం వరుసగా రెండో విద్యా సంవత్సరంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని సౌత్ ఇండియా లెవెల్ పోటీలకు అర్హత సాధించింది. మానవ పురోభివృద్ధికి శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాలు అనే అంశంలో సైన్సును నాటక రూపంలో అరగంట వ్యవధిలో ఈ విద్యాసంవత్సరంలో ఈ అంశంపై పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు 'చిరుధాన్యాలు అద్భుతమైన ఆహారం' అనే అంశంపై జిల్లా స్థాయి ప్రదర్శనలో మొదటి స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 23న బెంగళూరులోని విశ్వేశ్వరయ్య సైన్స్ మ్యూజియమ్‌లో జరిగే దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగే పోటీలకు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిథ్యం వహిస్తూ పోటీలలో పాల్గొనగా వరసగా రెండో సంవత్సరం పారమిత విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని తెలంగాణను ప్రాతినిథ్యం వహించడం విశేషమని విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పారమిత విద్యార్థులను తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను జిల్లా విద్యాధికారి సీహెచ్.జనార్ధ న్‌రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే విద్యార్థులను, గైడ్ టీచర్, బాలస్వామిని డాన్స్, ఆర్ట్ టీచర్స్ మధు, మోహన్, ఎస్.చిరంజీవి చారి, స్క్రిప్ట్ రైటర్ మహేష్ లను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఈ.ప్రసాద రావు డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వీయూఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, ఎస్ఓ, డి.తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఏకశిల పాఠశాలలో దీపావళి వేడుకలు



నవతెలంగాణ - హుజురాబాద్ రూరల్ : తుమ్మలపల్లి శివారులోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించామని పాఠశాల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ఏకో ఫ్రెండ్లీ దీపావళి ఆకృతి అందరినీ అబ్బురపరిచింది. ప్రీ ప్రైమరీకి సంబంధించిన చిన్నారి చిన్న పిల్లలు ఆటపాటలతో పర్యావరణ రహిత టపాసులతో ముందస్తు దీపావళి పండుగను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.దినేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, స్టాఫ్ ఇన్‌చార్జి దూడల నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లందకుంట మండల కేంద్రం, మల్లన్నపల్లె గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మాదిరే రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్, ఇల్లంతకుంట ఆలయ చైర్మన్ పెద్ది కుమార్, 200మంది ఉన్నారు. కార్యక్రమంలో ఇల్లందకుంట ఉపసర్పంచ్ తిరుపతి, రవికుమార్, శ్రీనివాస్, రవి, దార నరేష్, మహేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ - రామడుగు



రాబోయే ఎన్నికల నిర్వహణలో ప్రజలు సహకరించాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ ప్రజలను కోరారు. పారా మిలిటరి దళాలతో మండలంలోని వన్నారం, కొక్కెరకుంట గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టిపెట్టామని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చొప్పదండి సీఐ గోపతి రవిందర్, ఎస్ఐ తోట తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాజీ ప్రజాప్రతినిధుల రాజీనామా

నవతెలంగాణ - వీణవంక



మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీ స్థాపించినప్పటినుంచి కొనసాగుతున్నామని, ప్రస్తుతం పార్టీలో తగిన గౌరవం లేదని, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. కౌశిక్‌రెడ్డి తీరు వల్లే బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కౌశిక్ రెడ్డికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. రాజీనామా చేసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ సమ్మిరెడ్డి, మండల్ కోఆప్షన్ మెంబర్ హమీద్, అమృత ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

స్థానిక బిడ్డను అభివృద్ధి చేసిన ఆశీర్వదించండి

చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

నవతెలంగాణ - రామడుగు : మండలంలోని తిర్మలాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో శనివారం చొప్పదండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక బిడ్డనైన తనను ఆశీర్వదించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటున్నాని, ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తున్నానని తెలిపారు. పలు పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్, సర్పంచులు బక్కశెట్టి నర్సయ్య, సంటి జీవన్, ఏఎంసీ వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకులు వంచ మహేందర్‌రెడ్డి, తడగొండ రాజు, తడగొండ అజయ్ పాల్గొన్నారు.

మీరే దిక్కంటూ మాజీ ఎమ్మెల్యే శోభ కన్నీరు..



నవతెలంగాణ - గంగాధర : 'అనారోగ్యం బారిన పడిన భర్త గాలన్న ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉండగా, తాను ప్రజలు, పార్టీ కోసం ఎన్నికల ప్రచారంలో తిరగాల్సి వస్తుందంటూ' మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భావోద్వానికి లోనై కన్నీరు పెట్టారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గ స్థాయి బీజేపీ సభలో శోభ మాట్లాడుతూ ఆవేదన చెందారు. ప్రతి అడుగులోను నా వెన్నంటి ఉండే భర్త గాలన్న అనారోగ్యం భారిన పడి ఆసుపత్రిలో ఉన్నాడని, ఒంటరినైన నాకు , నా భవిష్యత్తుకు దిశ, నిర్దేశకులు మీరే దిక్కుంటూ కంటతడి పెడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. నా కన్నీరు కల్వకుంట్ల కుటుంబానికి తగులుతుందంటూ ఆవేదన చెందారు. కార్యక్రమంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నాయకులు పాల్గొన్నారు.

ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం



నవతెలంగాణ - రామడుగు

నియోజకవర్గ ప్రజా సమస్యలపై పదేండ్లుగా పోరాటం చేస్తున్నానని.. రెండుసార్లు ఓడిపోయాను ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించాలని చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం కోరారు. రామడుగు మాజీ ఎంపీపీ తొడకొండ అంజలి,తొడకొండ హన్మంతు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యుడు తడగొండ నర్సింగ్ బాబు ఆధ్వర్యంలో సుమారుగా 200 మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, కొల రమేష్, కాడె శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత



నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని రాంనగర్‌లో 750 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నట్టు ఎక్సైజ్ అర్బన్ సీఐ తాతాజీ తెలిపారు. ఆయన కథనం మేరకు.. గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తి రాజస్థాన్‌కు చెందిన హుకమా రామ్ పునియాగా తెలిపారు. కొంతకాలంగా బావుపేటలో నివాసం ఉంటూ రాజస్థాన్ నుంచి గంజాయి తెచ్చి కరీంనగర్‌లోని పలు ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తున్నాడు. నిందితున్ని అరెస్ట్ చేసి కేసును దర్యాప్తు చేస్తున్నామని, అతడి వద్ద నుంచి 750 గ్రాముల గంజాయిని, ఒక బైక్‌ని, మొబైల్ ఫోన్‌ని స్వాధీనం చేసుకున్నామని, సీజ్ చేసిన గంజాయి విలువ మార్కెట్‌లో సుమారుగా రూ.లక్షా 50వేలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు నరేష్, రూప, హెడ్ కానిస్టేబుల్స్ శ్రీకాంత్‌రెడ్డి, కానిస్టేబుల్స్ జగన్, మహేష్, రాము, శంకర్, ప్రేమలత పాల్గొన్నారు. ఎవరైనా గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 8712658808 నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విశ్వరూప మహాసభకు తరలిన వెలిచాల నాయకులు

నవతెలంగాణ - రామడుగు : హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన పలువురు యువ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లంక శ్రీనివాస్, ఆరెపల్లి ప్రశాంత్, కల్లెపల్లి తిరుపతి, దావు సుధాకర్, సేపెల్లి శ్రావణ్, కొమ్ము దిలీప్, తదితరులున్నారు.

పల్లెల్లో జోరుగా గుడుంబా తయారీ

- కోడ్ కూసాకే దాడులు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు
- గతంలో కేసుల నమోదు నామ మాత్రమే.?
- ఏండ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జిల్లాలో గుడుంబా గుప్పుమంటోంది. గ్రామాల్లో విచ్చలవిడిగా తయారు చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నా ఎన్ని రోజులు ఎక్సైజ్ అధికారులకు పట్టడం లేదు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు విని పిస్తున్నాయి. గ్రామాల్లోని బావులు, వాగులు, అడవుల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడ గుడుంబా తయారీ చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు తెలిసినా బెల్లం అమ్మకాలు చేసే వ్యాపారుల నుంచి మూడుపులు అందుతుండడంతో ఇన్నాళ్లు గుడుంబా వైపు కన్నీటి చూడలేక పోయారనే విమర్శలు ఉన్నాయి.

గుడుంబా తయారీ దారుల పై దాడులు కేసులు..

ఎన్నికల కోడ్ అమలైన నుంచి 226 గుడుంబా కేసులు నమోదు చేసి 29 మందిని అరెస్టు చేశారు. ఇప్పటి వరకు 2936 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. 127050 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 1640 కిలోల బెల్లాన్ని సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

బెల్ట్ షాపులపై కేసులు..

ఎన్నికల కోడ్ అమలైన నుంచి ఇప్పటి వరకు 57 బెల్ట్ షాపుల పైన కేసులు నమోదు చేశారు. 37 మందిని అరెస్టు చేశారు. 551.36 లీటర్ల లిక్కర్, బీరులను సీజ్ చేశారు. అనధికార కల్లు (ఈత, తాటి) అమ్మకపు దారులపై 26 కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో అమ్మకపు దారులు పారిపోగా 3090 లీటర్ల కల్లును అధికారులు ధ్వంసం చేశారు. గుడుంబా, బెల్ట్ షాపులపై దాడులు చేసినప్పుడు సుమారు వివిధ రకాల 16 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. గుడుంబా బెల్ట్ షాపులపై జరిపిన దాడులలో ఇప్పటివరకు సుమారు కోటి యాభై లక్షల రూపాయల విలువ గల మద్యం, ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతం, అటవీ గ్రామాల్లో గుడుంబా గుప్పుమంటుంది. గుడుంబా రహిత జిల్లాగా, గుడుంబా తయారీ దారులకు ప్రభుత్వ ప్రోత్సాహం అందించి ఉక్కుపాదం మోపాల్సి ఉన్నా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో మళ్లీ పల్లెలో గుడుంబా విస్తరిస్తోంది. ఎన్నికలు, పండగల నేపథ్యంలో బెల్లం, పటిక దిగుమతి చేసుకుంటూ రహస్య ప్రాంతాల్లో గుడుంబా తయారీ చేస్తున్నారు. బెల్లం దిగుమతి కష్టతరంగా మారడంతో చక్కెరను విని యోగిస్తున్నారు.

మండల కేంద్రాల్లో లభిస్తున్న గుడుంబా ప్యాకెట్లు..

గతంలో పల్లెలకు పరిమితమైన గుడుంబా తయారీ, విక్రయాలు మండల కేంద్రాల్లోని చిరు దుకాణాలు, గొలుసు దుకాణాల్లో గుడుంబా ప్యాకెట్ల ద్వారా విక్రయాలు చేస్తున్నారు. గుడుంబా తయారీ రహస్య ప్రాంతాల్లో చేపడుతూ అక్రమంగా నిల్వ చేస్తున్నారు. బ్యాగుల్లో, సంచుల్లో అనుమానం రాకుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సుల్లో రవాణా చేస్తూ ఆయా దుకాణాలకు చేరవేస్తున్నారు. ఇలా చిన్న చిన్న ప్యాకెట్లలో విక్రయాలు చేస్తూ గుట్టుగా దందా సాగిస్తున్నారు. మరో వైపు సరిహద్దులు దాటిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు.

నియంత్రణ చర్యలు ఎక్కడ..

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అక్టోబర్ 2016 నుంచి ఏప్రిల్ 2022 వరకు జిల్లాలోనే పనిచేశారు. అనంతరం పదోన్నతి లభించినా జగిత్యాల జిల్లాకే ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. అదేవిధంగా జగిత్యాల ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ 2017 నుంచి నేటి వరకు పని చేస్తున్నారు. ఇలా ఏళ్ల తరబడి ఒకే జిల్లాలో ఒకే పోస్టులో అధికారులు పని చేస్తుండడంతో వారికి వ్యాపారులకు సత్సంబంధాలు నెలకొంటున్నాయి. అదే విధంగా గుడుంబా తయారీ బెల్ట్ షాపు నిర్వాహకులపై కూడా మామూలుగానే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.



తక్కువడిన వాహనాలు

తక్కుపడుతున్న ప్రభుత్వ వాహనాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో పలు ప్రభుత్వ వాహనాలు మూలన పడ్డాయి. ఆ వాహనాలు వాడకంలో లేకపోవడంతో తుక్కు పడుతున్నాయి. అవి ఏ ప్రభుత్వ శాఖకు సంబంధించినవో ఆ శాఖ అధికారులు వాహనాలకు ఏమైనా మరమ్మతులు చేయిస్తే ప్రభుత్వ ధనం వృథా కాదని ప్రజలు కోరుతున్నారు.

వృథాగా పడేసిన హరితహారం మొక్కలు



అడవిలో వృథాగా పడేసిన మొక్కలు

నవతెలంగాణ-రాయికల్

తెలంగాణకు హరితహారంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నాటాల్సిన మొక్కలను మండలంలోని ధర్మాజిపేట అడవి ప్రాంతంలో వృథాగా పడేశారు. ఒక్కో మొక్కుకు ప్రారంభం నుండి నాటే దశ వరకు 70 నుండి 125 రూపాయల వరకు ఖర్చు అవుతుందని, హరిత వనాల పేరుతో సుమారు రూ.5 లక్షల అంచనా విలువతో మొక్కలను నాటి సంరక్షించాల్సిన ఉపాధి హామీ సిబ్బంది, మొక్కల పెంపకం పనిని తనిఖీ చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చలేదు



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-రాయికల్

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చలేదని కాంగ్రెస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇటిక్యాల, మూటపెల్లి, ఉప్పుమడుగు గ్రామాల్లో జీవన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ఉద్యోగాల ఖాళీల నివేదిక ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని ఆరోపించారు. గ్రూప్ వన్ పరీక్షలను రెండు సార్లు రద్దు చేశారని, ఉపాధ్యాయ పోస్టులను కుదించి ఉద్యోగాలు తగ్గించేలా చూశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట రూ.40 వేల కోట్ల అప్పు చేసిందని, రైతుల నడ్డి విరుస్తూ క్వింటాల్‌కు 5 కిలోల తరుగు తీస్తూ, బీఆర్ఎస్ నాయకులు రైస్ మిల్లర్ల దోపిడీకి అండగా నిలిచారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

సీపీఐ(ఎం) నుంచి ముడుగం రాజాలింగు బహిష్కరణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సీపీఐ(ఎం) నుంచి ముడుగం రాజాలింగును బహిష్కరిస్తున్నట్టు పార్టీ జిల్లా కార్యదర్శి జి. తిరుపతి నాయక్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. ముడుగం రాజలింగు పార్టీ నిర్మాణానికి విరుద్ధంగా ధర్మపురి నియోజకవర్గలో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారని చెప్పారు. పార్టీ నియమావళికి వ్యతిరేకంగా పని చేస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ.. ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఇక నుంచి అతనికి పార్టీ, ప్రజా సంఘాలతో ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకురాలు ఇందూరి సులోచన, పార్టీ జిల్లా నాయకులు కోమటి చంద్రశేఖర్, వేలుమలపల్లి వెంకటాచారి, సిరికొండ చంద్రన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తిరుపతినాయక్



ఓట్లు అభ్యర్థిస్తున్న సుంకెరవిశంకర్

బల్వాంతపూర్‌లో సంకెరవిశంకర్ ప్రచారం

నవతెలంగాణ- మల్యాల

మండలంలోని బల్వాంతపూర్ గ్రామంలో బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకెరవిశంకర్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్ర మాలను వివరించారు. నాయకులు పాల్గొన్నారు.

ప్రచార సామగ్రికి అనుమతి తీసుకోవాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్



మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు విధిగా తమ ప్రచార సామగ్రికి సంబంధించిన అంశాలపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అనుమతి తప్పనిసరి అని ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ బిఎస్.లత పాల్గొన్నారు.

జువ్వాడి నర్సింగరావు ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు, ప్రజలు

నవతెలంగాణ-కోరుట్ల

మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బుగ్గారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి ఏనుగు భూలక్ష్మి బుచ్చిరెడ్డి, కోరుట్ల మండల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుడు కొంతం రాజం పాల్గొన్నారు.

గోదురులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్, ఆవుల మహేష్, జాజాల జగన్‌రావు, బొమ్మన గణేష్, పిట్ల వంశీ, నేమూరి నరేష్, చేగొండశ్రీను, భూక్య విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ద్వారా ఫిర్యాదులు చేయాలి

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సెల్ ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని కోరుట్ల నియోజక వర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరుట్ల శాసన సభ నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నికలకు సంబంధించిన ఏమైనా ఫిర్యాదు ఉంటే తమ సెల్ నెంబర్ 93924 74779కు తెలియజేయాలని సూచించారు.

నవతెలంగాణ 5

రాజన్న సిరిసిల్ల

ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

గంజాయి మత్తులో యువత..

- నలుగురు యువకులు అరెస్ట్
- 18 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం


వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహజన్

నవతెలంగాణ-సిరిసిల్ల: గంజాయి మత్తులో యువత ఉన్నారని.. గంజాయికి అల వాటు పడి అక్రమ రవాణా చేస్తూ నలుగురు యువకులు పట్టుబడినట్లు ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రణీత్, కృష్ణ, హశ్విత్‌లు కొన్ని రోజులుగా గంజాయి తాగుతూ జల్సాలకు అలవాటు పడ్డారు. వీరు ముగ్గురు కలిసి బట్ట రవీందర్ దగ్గర గంజాయి కొనుగోలు చేసి అధిక రేటుకి విక్రయించేవారు. నాలుగు రోజుల క్రితం నిందితులు ప్రణీత్, కృష్ణ, హశ్విత్‌లు బట్ట రవీందర్ దగ్గరికి గంజాయి గురించి వెళ్లగా రవీందర్ వద్ద గంజాయి లేకపోవడంతో ఒక్కొక్కరు 10 వేల రూపాయల చొప్పున ముగ్గురు కలిసి మొత్తం 30 వేల రూపాయలను రవీందర్‌కు ఇచ్చారు. రవీందర్ నాలుగు రోజుల తర్వాత గంజాయి తీసుకొని సిరిసిల్లకు వచ్చి అప్పగిస్తానని వారి చెప్పాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం సిరిసిల్ల శివారు లోని మానేరు వాగు ఒడ్డున మున్నూరుకాపు సంఘం భవనం దగ్గరకు ఈగ కృష్ణ ద్విచక్రవాహనంపై అంకర్ ప్రణీత్, అంకర్ అశ్విత్‌లు వెళ్లారు. అక్కడికి బట్ట రవీందర్ మాచారెడ్డి నుంచి తన ద్విచక్రవాహనంపై 18కిలోల గంజాయిను ఒక్కొక్కటి రెండు కిలోల ఉండే విధంగా తొమ్మిది పాకెట్లు తీసుకువచ్చాడు. సమాచారం తెలుసుకున్న సిరిసిల్ల టాస్క్‌ఫోర్స్, సిరిసిల్ల టౌన్ పోలీస్‌లు వారిని అదుపులోకి తీసుకున్నాడు. 18 కిలోల గంజాయి, రెండు ద్విచక్రవా హనాలను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తర లించారు. గంజాయి నిందితులను పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కట్ల రవీందర్, ఎస్ఐ రవీందం "నాయుడు, హెడ్ కాని స్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్స్ అజ్హర్, మహిపాల్, శ్రీనివాస్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సి.ఐ రవీందర్, ఎస్.ఐ రవీందర్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రంగినేని మోహన్‌రావు

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్: జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ ఆధ్వర్యంలో జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచారోద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు, రంగినేని సుజాత మోహన్‌రావు ఎడ్యుకేషన్ చారి టబుల్ ట్రస్ట్ అధినేత రంగినేని మోహన్‌రావు చేతుల మీదుగా శనివారం ట్రస్ట్‌లో ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఈనెల 7 నుంచి ఫిబ్రవరి 28 వరకు 'జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచా రోద్యమ'లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్‌లను ఆవిష్క రించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రం అంజ నేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్, జిల్లా కార్యదర్శి కట్కూరి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పాండురంగం, మధుసూదన్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను గెలిపించడండి

నవతెలంగాణ-వీర్నపల్లి: మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కేటీఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజ్యాధికారం రాని జాతులకు రాజ్యాధికారమే లక్ష్యం

నవతెలంగాణ-వీర్నపల్లి: రాజ్యాధికారం రాని జాతులకు రాజ్యాధికారమే లక్ష్యమని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. వీర్నపల్లి మండలం పలు గ్రామాల్లో బీఎస్పీని ఆదరించి ఆంఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రిని చేయడం కోసం బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీనివాస్, గజ్జెల నర్సయ్య గజ్జెల దిలీప్, తుడుం తరుణ్, గంగాధరి సాయి చందు, రాజేష్ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

బీజేపీకి బుద్ధి చెప్తాం

- కిషన్‌రెడ్డి, బండి, ఈటల దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ-వేములవాడ

టికెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన బీజేపీకి తగిన బుద్ధి చెబుతామని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్‌లో సిద్దాల బాలయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కేవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ మాట్లాడుతూ వేములవాడ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తుల ఉమ పేరును ప్రకటించి, నామినేషన్ వేయించి, బీఫామ్ పత్రాన్ని దొరలకు బీజేపీ అందజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ నాయకులు కొంకల పాండు, సిద్దాల నరసయ్య, లచ్చయ్య, సిద్దాల లక్ష్మి, మహేశ్, సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్య, కేవైసీఎస్ నాయకులు గుంటి మహేష్, ప్రశాంత్, జిల్లా నాయకురాలు సంద స్వప్న, చిగుర్ల గట్టయ్య, అనిల్ పాల్గొన్నారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే అభ్యర్థిగా యువకుడు నామినేషన్

నవతెలంగాణ-చందుర్తి:

మండలంలోని మూడపల్లి గ్రామానికి చెందిన కట్కూరు ఏనోస్ అనే యువ స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా నామినేషన్ వేసాడు. దీంతో గ్రామస్తులు ఏనోస్‌ను అభినందించారు. ఏనోస్ పాలిటెక్నిక్ చేసి రాజన్న సిరిసిల్ల పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నాడు. విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తూ ముందుకెళ్తానని ఏనోస్ అన్నాడు.



నామినేషన్ వేస్తున్న యువకుడు

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట్, గొల్లపల్లి, అల్మాస్‌పూర్, వెంకటాపూర్ గ్రామాల్లో నార్మల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ శనివారం తనిఖీ చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు, పోలీసులకు సూచించారు. అనంతరం ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నార్మల్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లను సందర్శించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని అన్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్‌లు ఉన్నారు.


ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు

కేటీఆర్‌తోనే సిరిసిల్ల అన్ని రంగాల్లో అభివృద్ధి

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్:

మంత్రి కేటీఆర్‌తో సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం సిరిసిల్లలో ఎంపీ బండి సంజయ్ మంత్రి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో సిరిసిల్ల అభివృద్ధిలో ముందుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, ఎండీ సత్తార్, అన్నల్దాస్ వేణు, మల్లడ పేట భాస్కర్ బీఆర్ఎస్వీ నాయకులు సబ్బని హరీష్ ఉన్నారు.


మాట్లాడుతున్న గూడూరి ప్రవీణ్

కార్యకర్తలతో వినోద్‌కుమార్ సమావేశం

నవతెలంగాణ చందుర్తి: మండలంలోని లింగంపేట గ్రామ శివారులో శనివారం ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ బూత్ లెవల్ కార్యకర్తలతో రహస్య సమావేశం నిర్వహించినట్లుగా తెలిసింది. మీడియాకు సమాచారం లేకుండా సమావేశం నిర్వహించడం బీఆర్ఎస్ క్యాడర్ చేజారి పోకుండా చూడాలని సూచించినట్లుగా తెలుస్తుంది. బీసీలు పార్టీ నుంచి బయటకు వెళ్లకుండా చూడాలని చందుర్తి, రుద్రాంగి, బూత్ కమిటీ లకు సూచించినట్లుగా సమాచారం.

ఎంసీసీ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు జగదీష్ సోన్‌కర్

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్:

ఎంసీసీ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ జగదీష్ సోన్‌కర్ అన్నారు. శనివారం సిరిసిల్లలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని అన్నారు. అలాగే సిరిసిల్ల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారి దశరథం, జిల్లా చేనేత జౌళి అధికారి సాగర్ ఉన్నారు.


ఫిర్యాదుల కేంద్రాన్ని పరిశీస్తున్న జగదీష్‌సోన్‌కర్

పోలీసుల కవాత్..

నవతెలంగాణ-కోనరావుపేట

మండలంలోని కనగర్తిపల్లి, మక్త గ్రామాల్లో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం బీఎస్ఎఫ్ జవాన్లతో కవాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్తతో బైండోవర్ చేస్తున్నామని అన్నారు.


కవాత్‌లో పాల్గొన్న పోలీసులు

నవతెలంగాణ-వేములవాడ రూరల్: వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి, బొల్లారం, హన్మాజిపేట్, మల్లారం, మర్రిపల్లి, నాగయ్యపల్లి పోలింగ్ కేంద్రాలు గల గ్రామాలలో ప్రధాన రహదారుల గుండా కేంద్రసాయుధ బలగాలతో వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కవాతు కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఏఎస్ఐ లక్పతి, పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

సిరిసిల్లను అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్‌దే

- నాఫ్స్‌కబ్ చైర్మన్ కొండూరు రవీందరావు

నవతెలంగాణ-గంభీరావుపేట:

సిరిసిల్లలో అన్ని రంగాల అభివృద్ధి చేసిన ఘనత మంత్రి కేటీఆర్‌కే దక్కుతుందని నాఫ్స్ కబ్ చైర్మన్ కొండూరు రవీంద్రరావు అన్నారు. గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో కేటీఆర్‌కు మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బారాస మం డల అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి, స్థానిక నేతలు సురేందర్ రెడ్డి, లక్ష్మణ్, సెస్ డైరెక్టర్ గోరేనేని నారాయణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త హనుమంతరెడ్డి, దయాకర్, మల్లేశం పాల్గొన్నారు


ప్రచారం చేస్తున్న కొండూరి రవీందర్‌రావు

లక్ష్మీనారాయణ కుమార్తె ప్రచారం

నవతెలంగాణ-కోనరావుపేట:

గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోనరావుపేట, ఎగ్లాస్పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు కుమార్తె చల్మెడ నిహారిక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల రజిని, సర్పంచులు పోగలరేఖ, ఆరెలత, దండు ఎల్లవ్వ, టీఆర్ఎస్ మహిళా అధ్యక్షు రాలు చీటీ సంధ్యారావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ఎంపీటీసీ దేవరకొండ నరసింహాచారి, మాజీ సర్పంచులు తాటకర్ల సుమలత ఉన్నారు.


ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు

ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే తెలియజేయాలి

నవతెలంగాణ-సిరిసిల్ల టౌన్:

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా తెలియజేయాలని రాజన్న సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ జగదీష్ సోన్‌కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలు, అభ్యర్థుల ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నట్లయితే స్వయంగా తెలియజేయాలని లేదా 8977123147, 08723-227022 నెంబర్ల ద్వారా సమాచారం అందించాలని కోరారు.


డాక్టర్ జగదీష్ సోన్‌కర్

స్కీములంటే బీఆర్ఎస్... స్కాములంటే కాంగ్రెస్

▸ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండంలో ఒక దొంగకు మరో దొంగ మద్దతు పలకడానికి వచ్చినట్లుగా శనివారం జరిగిన కాంగ్రెస్ సభ ఉందని, స్కీములంటే బీఆర్ఎస్ పార్టీ... స్కాములంటే కాంగ్రెస్ అని రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి సభలో ప్రజల స్పందన చూస్తేనే బీఆర్ఎస్ పార్టీ రామగుండంలో అఖండ మెజారిటీతో గెలువబోతోందని అర్థమైందన్నారు. బోఫోర్స్ నుంచి బొగ్గు బ్లాకులదాకా కాంగ్రెస్ పాలన అంతా అవినీతిమయ మేనన్నారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. కాంగ్రెస్ హయాంలో బొగ్గు బ్లాకులను తమ అనుయాయులకు కట్టబెట్టినందుకే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెండర్ ద్వారానే బొగ్గు బ్లాకులను కేటాయించాలని ఎంఎండీఆర్-2014 యాక్ట్ పార్లమెంట్‌లో బిల్లు తెచ్చిందన్నారు. బొగ్గు కుంభకోణంలో నాటి మంత్రి దాసరి నారాయణరావు జైలుకెళ్లిన విషయం గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఈప్రాంత కార్మికులు మరో ప్రాంతానికి వెళ్లకుండా ఉండేందుకే జీడీకే 5వ గనిని ఓసీపీగా మార్చాల్సి వచ్చిందన్నారు. సోనియా గాంధీ బలి దేవత అన్న రేవంత్ రెడ్డి, నేడు సోనియాను తెలంగాణ దేవత అంటున్నాడని, అది నాలుకా తాటిమట్టా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం నియోజక వర్గంలోని ప్రజలు చైతన్యానికి మారుపేరని, ఉద్యమ నేపథ్యం కలిగినవారని, ఉద్యమ నేలపై ఉద్యమద్రోహుల దొంగ మాటలు నమ్మబోరన్నారు.

అకాశం నుంచి పాతళం వరకు కాంగ్రెస్ అవినీతి

అకాశం నుంచి పాతళం వరకు టూజీ స్పెక్ట్రం నుంచి బొగ్గు బావుల దాకా కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడిందని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. రేవంత్ రెడ్డి సభను ఈ ప్రాంత ప్రజలంతా తిరస్కరించారని, ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ విజయం ఖాయమని స్పష్టమైందన్నారు. సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జీ నారదాసు లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయారెడ్డి, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, తోడేటి శంకర్ గౌడ్, మాదాసు రామమూర్తిలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ, విధులను నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. ఈసీఐ (ఎలక్షన్ కమిటీ ఆఫ్ ఇండియా) ఢిల్లీ నుంచి శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రామగుండం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, ఏఆర్వోలు పాల్గొన్నారు. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ నామినేషన్ దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 10 సాయంత్రం 3గంటలకు ముగిసిందని, స్వతంత్ర అభ్యర్థులు, రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తులు పత్రాలపై పరిశీలన, అభ్యర్థుల పేరు ఖరారుపై, అర్హత పత్రాలు, అఫిడవిట్, స్క్రూటినీ, సందేహాలు, సూచనలు, వివరాలపై అవగాహన కల్పించారు. స్వతంత్ర అభ్యర్థులు,రాజకీయ పార్టీల అభ్యర్థుల మధ్య కేటాయించవలసిన గుర్తులు, వాటి సర్దుబాటు, సంబంధించిన వివరాలు, నియమాలు, సూచనలు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) అరుణ శ్రీ, ఏఆర్వోలు కుమారస్వామి, రామ్మోహన్ రావు, జ్యోతి, డిప్యూటీ తహశీల్దార్‌లు, ఇతర స్టాఫ్ పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రిటర్నింగ్ అధికారి

అవినీతిపాలనకు అడ్డుకట్ట వేయాలంటే బీఎస్పీకి ఓటు వేయండి

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
అవినీతిని, అక్రమ పాలనకు అడ్డుకట్ట వేయాలంటే బీఎస్పీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలం రాములపల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మేనిఫెస్టో కంటే బీఎస్పీ మేనిఫెస్టో ఎంతో గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు రూపొందించారన్నారు, అనంతరం కదంబపూర్ గ్రామం నుంచి సయ్యద్ హుస్సేన్, ఎస్ కే సలీంలతోపాటు పలువురు నాయకులు బీఎస్పీలో చేరగా దాసరి ఉష వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, మండల ఉపాధ్యక్షుడు ఆషాడపు రాములు, కొల్లూరి నర్సయ్యలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దాసరి ఉష

ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

రామగుండం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రి అందని ద్రాక్షగా మారిందని, ఆస్పత్రుల్లో వైద్యులు సరిగా లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని, రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని రామగుండం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం గోదావరిఖని రమేష్ నగర్‌లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా డివిజన్, కాలనీ వాసులను కలిసి బీజేపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంధ్యారాణి కోరారు. ఓట్ల కోసం వచ్చే ప్రజా ప్రతినిధులు ఎన్నికల ముందు ఆసుపత్రి విషయంలో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ముఖం చాటేసారని అలాంటి నాయకులకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి

ప్రచార రథాలపై దాడి

▸ నిరసన తెలిపిన ఓనర్లు, డ్రైవర్లు ▸ ఎమ్మెల్యే అభ్యర్థులు హామీ ఇవ్వాలని డిమాండ్


ఆందోళన చేస్తున్న ప్రచార రథాల డ్రైవర్లు, ఓనర్లు

నవతెలంగాణ, కోల్ సిటీ :
అసెంబ్లీ ఎన్నికల ప్రచార రథాలపై దాడిచేసి డ్రైవర్లపై చేయిచేసుకున్న దుండగులను కఠినంగా శిక్షించాలని ఆ వాహనాల అసోసియేషన్ నాయకులు మారపల్లి విద్యాసాగర్, బాబర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ప్రచార రథాలను వారి నిలిపివేసి ఆందోళనకు దిగారు. అభ్యర్థులు తమ ప్రాణాలకు హామీ ఇస్తేనే ప్రచార రథాలను తిప్పుతామని డిమాండ్ చేశారు. దీంతో ప్రచారంలో ఉన్న సుమారు 70 వాహనాలు ఆగిపోయాయి. శుక్రవారం రాత్రి 5ఇంక్లైన్ చౌరస్తాలో కొందరు గుర్తు తెలియని యువకులు ఎన్నికల ప్రచార రథంపై దాడి చేసి డ్రైవర్‌ను బెదిరించారు. ప్రచార సమయం ముగిసిందని, ఇంకా ఎందుకు తిరుగుతన్నారని బెదిరింపులకు పాల్పడ్డారు. సమయం ఉందని ఎన్నికల అధికారుల నిబంధనల మేరకే ప్రచారం చేస్తున్నామని డ్రైవర్ వారికి సమాధానం చెప్పినా వినిపించుకోకుండా దాడికి దిగారు. వాహనంలోని పలు వైర్లు, సౌండ్ బాక్సులను ధ్వంసం చేశారు. దీనిని నిరసిస్తూ వాహనాల డ్రైవర్లు, ఓనర్లు వాహనాలను నిలిపి అభ్యర్థులు తమకు లెటర్ ప్యాడ్‌పై రాతపూర్వకమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన కొనసాగించారు.

దాడికి పాల్పడడం సరికాదు

టాటా మ్యాజిక్ వాహనాల అసోసియేషన్ అధ్యక్షుడు, విద్యాసాగర్



బతుకుదెరువు కోసం వాహనాలను నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్లపై దాడి చేయడం సరికాదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుడదు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమపై జరిగిన దాడులకు బాధ్యత వహించాలి.

ఓటు ప్రాముఖ్యత, హక్కుపై అవగాహన సదస్సు


అవగాహన కల్పిస్తున్న కళాకారుల బృందం

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనవు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచే గోదావరిఖనిలోని ఎల్‌బీ.నగర్, రమేష్ నగర్, కాకతీయనగర్, లెనిన్ నగర్, విద్యానగర్, ఏరియాలో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలకు తెలియ జేశారు. కార్యక్రమంలో మెప్మా సీవోలు, జూనియర్ అసిస్టెంట్‌లు, మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా ఉందని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే కోరుకంటి సమక్షంలో ఫాతిమా, రామగుండం బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు చుక్కల రాములు యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు తెలిపి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిమ్మిబాబు, గోపు అయిలయ్య యాదవ్, జేవి.రాజు, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మీబిడ్డగా ఆదరించి..ఆశీర్వదించండి

- ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్


మాట్లాడుతున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:
2014 ఎన్నికల్లో నన్ను ఆదరించి ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే అయిన తరువాత మీ కుటుంబసభ్యుడిగా ఉంటే కాంగ్రెస్ వారు కుట్రలు కుతంత్రాలు చేసి మీకు దూరం చేశారని, మీ బిడ్డగా మరోసారి ఆదరించి ఆశీర్వదించండని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రజలను కోరారు. ముత్తారం మండలం ఇప్పలపల్లి, సీతంపేట, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కేవలం నాలుగ సంవత్సరాల సమయంలోనే ఒక్కసారి అవకాశం ఇస్తేనే అభివృద్ధి చేసి చూపించానని ఆయన అన్నారు. ముత్తారం మండలంలోని అనేక గ్రామాలకు రోడ్లు, విద్యా వైద్యం ఇతర రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. తన తల్లి పేరున స్థాపించిన ట్రస్టు ద్వారా ప్రతి ఒక్కరికి సేవలు అందించానని గుర్తు చేశారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే ఐదేండ్లలో ఏ ఒక్క ఆడబిడ్డ పెండ్లికి పుస్తె మట్టెలు ఇచ్చారా, ఏ పేదింటి బిడ్డ చదువుకు పెన్ను పేపర్ కొనిచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల వచ్చాయని ఆరు పథకాలను మీ ముందుకు తీసువస్తున్నారని, అవన్నీ గ్యారెంటీ లేని పథకాలన్నారు. కర్ణాటకలో ఐదు పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి ఏ పథకం అమలు చేయక ప్రజలను గోసపెడుతున్నారని, కాంగ్రెస్‌కు ఓటు వేసి తప్పు చేశానని కర్ణాటకకు చెందిన ఓవ్యక్తి తన వేలును నరుక్కున్నాడని ఆయన వివరిం చారు. మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని, నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో ఇప్పలపల్లి సర్పంచ్ ఉప్పు సుగుణ-శ్రీనివాస్, ఖమ్మం పెల్లి ఎంపీటీసీ అల్లం తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్, పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, సమ్మయ్య తదితరులున్నారు.

బీఎస్పీలో పలువురి చేరిక

నవతెలంగాణ-మంథని
మల్హర్‌రావు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుంచి బీఎస్పీ పార్టీలో చేరారు. వారికి చల్లా నారాయణరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గంలో అక్రమాలు, అరాచకాలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్,పార్టీ నాయకులను మట్టిలో కలపడానికి,బహుజనులంత ఏకమై,ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు,నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి ఎంపీటీసీ దంపతులు



నవతెలంగాణ-మంథని
మంథని మండలం గుంజపడుగు ఎంపీటీసీ ఉదరిలక్ష్మి-లచ్చయ్య దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గోదావరి నది తీరానికి పోటెత్తిన భక్తజనం

నవతెలంగాణ-మంథని
దీపావళి పండుగను పురస్కరించుకొని గోదావరి నది స్థానానికి భక్తులు శనివారం ఉదయం నుంచే పోటెత్తారు.జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి స్థానానికి మంథనికి తరలి రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.భక్తులు పుణ్యస్థానాలు ఆచరించి గోదావరి నదిలోని గంగమ్మ తల్లికి ఒడ్డున ఉన్న గౌతమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.మంథని సీఐ సతీష్ ఆధ్వర్యంలో ఎస్సై కిరణ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

నవతెలంగాణ-మంథని
మంథని పట్టణంలోని రాజగృహాలో పలు మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ గూటికి చేరారు.కాటారం సబ్ డివిజన్ కిసాన్ రైతు సేవా సంఘం సభ్యులు సుమారు వంద మంది పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని తెలిపారు. పుట్ట మధూకర్‌కు గెలుపు కోసం పనిచేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలి


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మంథని
మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, అన్నారు. శనివారం నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గోదావరి నదికి వెళ్లే మార్గంలో ఆరు గ్యారంటీలను గోదావరి నదికి వెళ్తున్న భక్తులకు, రైతులకు ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మంథని మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు,పాల్గొన్నారు.

తెలంగాణ లేబర్ పార్టీ మహిళా ముఖ్య నాయకుల సమావేశం



మాట్లాడుతున్న గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని మేదర్‌బస్తీలోని తెలంగాణ లేబర్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయం మహిళా ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ హాజరై మాట్లాడారు. టీఎల్పీ రామగుండం నియోజకవర్గంలో పోటీ చేయడం కోసం 2 సంవత్సరాల నుంచి బస్తీబాట, పల్లెబాట, దశాబ్ది ఉత్సవాలు, గడపగడపక టీఎల్పీ ఎన్నికల శంఖారావం, మన రమేష్ అన్న మన ఎమ్మెల్యే తదితర కార్యక్రమాలతో నియోజకవర్గమంతా మూడు విడుతలుగా ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తనకు ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజల కోసం ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడి కోర్టు సాధించడమే కాకుండా అనేక ఏరియాలలో కరెంటు సౌకర్యం, నీటి సౌకర్యం, విద్య వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం కృషి చేశానన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించి కోరారు. ఇందుకు మహిళా నాయకురాల్లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జక్కం కవిత, పొన్నం రజిత, గీతాంజలి, సాయి కుమార్, పెండ్లి కుమారి, నూనె కనకలక్ష్మి, మాతంగి కుమారి, అరకోటి పద్మ, సలిగంటి ఓదెలు, గొర్రె అఖిల్ తదితరులున్నారు.

కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం, యాజమాన్యం

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ఎస్‌సీఈయూ నేతల వినతి


వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌సీఈయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికులు పెద్ద శక్తని, ప్రత్యక్షంగా 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థుల భవిష్యత్‌ను సింగరేణి కార్మికులు నిర్ణయిస్తారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి అన్నారు. కార్మికులు సమస్యలపై సతమతమవుతుంటే ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. రామగుండంలో శనివారం జరిగిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి కార్మికుల కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సార్లు హామీ ఇచ్చినా నేటికీ నెరవేర్చలేదని, ఖాళీ స్థలాలు, క్వార్టర్లు కార్మికులకు అలాట్ చేయాలని, ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రతి కార్మికునికి 250 గజాల స్థలం కేటాయించి, 20 లక్షల వడ్డీ లేని రుణం అందించాలని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు.

ప్రాజెక్టులతో తెలంగాణ మత్స్య రంగం అభివృద్ధి

తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్



మాట్లాడుతున్న తెలంగాణ పిట్టల రవీందర్

నవతెలంగాణ-మంథని :
యావత్ ప్రపంచమే మెచ్చే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే రాష్ట్రంలో మత్స్య రంగం అభివృద్ధి చెందిందని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పది సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తూ సుమారు ఐదు లక్షల మత్స్యకార కుటుంబాలకు అర్థికంగా తోడ్పాటునందించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణలో మత్స్యరంగం ఊహించని విధంగా అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. మంథని కేంద్రంగా గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని “ప్రత్యేక మత్స్య అభివృద్ధి కేంద్రం”గా తీర్చిదిద్దడం ద్వారా అదనంగా మరో 50 వేల మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పిల్లి శేఖర్‌లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సహాయం


సహాయం అందజేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
ఎన్టీపీసీ సమీపంలోని మేడిపల్లికి చెందిన నిరుపేద రాంటెంకి ప్రభాకర్ ఇటీవల మృతి చెందాడు. అతని కుటుంబానికి ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు సహాయం అందించారు. శనివారం ప్రభాకర్ దశదిన కర్మ నిర్వహణ కోసం శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు రూ.3వేల విలువైన నిత్యావసర సరుకులు, బియ్యంను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మందల రమాదేవి, సరితలక్ష్మీ, మేడీ సుభద్ర,లు పాల్గొన్నారు.

కేసీఆర్ సీఎంగా లేని తెలంగాణ భయంకరంగా ఉంటుంది

మరోసారి ఆశీర్వదిస్తే గొప్పగా పనిచేస్తాలి

మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్ / కరీంనగర్

కేసీఆర్ సీఎంగా లేని తెలంగాణ భయంకరంగా ఉంటుందని.. 50ఏండ్ల దరిద్రానికి కారణం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే అని మంత్రి, బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్, తాహెర్ కొండాపూర్ గ్రామాల్లో, కరీంనగర్‌లోని 4, 25,3 డివిజన్ అంబేద్కర్ నగర్, శివాజీ నగర్ కిసాన్‌నగర్‌లో శనివారం మంత్రి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ సమయానికి రాక పాము కాటుకు గురై ఎందరో రైతులు ప్రాణాలు కోల్పోయాలని అన్నారు. స్వయం పాలనలో సమస్యలు పరిష్కరించామని, కాళేశ్వరం జలాలతో తాగు సాగు నీటిని పరిష్కరించి మండుటెండల్లో చెరువులను మత్తడి దూకిస్తున్నామని అన్నారు. ఎన్నికల వేళ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. భూకబ్జా కేసులున్న రౌడీషీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని..ఆయనను గెలిస్తే మన భూములను కబ్జా చేస్తారని అన్నారు. ఎంపిగా గెలిచిన తర్వాత బండి సంజయ్ ఎప్పుడైనా కనిపించాడా అని అన్నారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు కుర్ర తిరుపతి, ఎడ్ల సరితఅశోక్, కంసాల శ్రీనివాస్, నయీమ్, తూము నారాయణ, పసుల చరణ్, బెజగం మధు, తీట్ల ఈశ్వరి పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పనిచేయాలి

కేంద్ర ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గణేష్

ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్‌గణేష్

నవతెలంగాణ - కరీంనగర్

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా అందరు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన జిల్లా పోలీస్ పరిశీలకుడు, ఉత్తర ప్రదేశ్ అడిషనల్ డీజీపీ ఎ.సతీష్ గణేష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ, పోలీస్ పరిశీలకుడు జిల్లా ఎన్నికల అధికారి, సీపీ, నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నియావళి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ఎన్నికల విధులను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ పర్సంటేజిని పెంచేలా చూసుకోవాలని, ఎన్నికల పనులు ముగిసే వరకు చేపట్టాల్సిన పనులు, అంశాలపై సమీక్షించుకోవాలని, అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకు ఖాతాల ద్వారా ఎక్కువ మొత్తం లేదా ఎక్కువ సార్లు జరిపిన లావాదేవీలపై దృష్టి సారించి ప్రతిరోజు నివేదికలను అందజేయాలని ఆదేశించారు. వంద శాతం పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరిస్తూ, జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్ల నమోదుకు నియోజక వర్గం వారిగా ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. 23,880 మంది వికలాంగులు, 19,594 మంది వృద్ధుల కోసం ఏర్పాట్లను చేపట్టినట్టు చెప్పారు. నాలుగు నియోజకవర్గాలలో 144 కేంద్రాలలో 289 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి 60 నుంచి 70 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ బృందాల ద్వారా ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చెక్ పోస్టులలో ప్రతి వాహనాన్ని పరిశీలిస్తూ పట్టుబడిన వాటిని వెంటనే ఆర్‌ఓలకు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర సాధారణ పరిశీలకులు సీఆర్.ప్రసన్న, ఎంఆర్.రవికుమార్, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లు, డీఆర్ఓ పవన్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల అవగాహన కల్పించాలి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ : విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహనతో పాటు శిక్షణ అందించి అందులో పాల్గొనేలా ఉత్సాహాన్ని నింపాలని, వసతులు కల్పించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేక అభినందన సమావేశం ఏర్పాటుచేశారు. ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో కళాశాలకు చెందిన విశ్వాని, నిహారిక, వర్ష అండర్-19 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చబడమే కాకుండా మహబూబ్ నగర్‌లో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారని సంతోషం వ్యక్తం చేశారు. విజేతలందరికి పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేశారు.

నిరంకుశ పాలనను అంతం చేయాలి

తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం



మాట్లాడుతున్న టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్

తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన అంతమొందించేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని తెలంగాణ జన సమితి వ్యస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం పట్టణంలో తెలంగాణ జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను మరిచిపోయి నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు నాలుగు యేండ్లలోనే కుంగిపోయిందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చింది మోడి ప్రభుత్వమే కాబట్టి దాని గురించి ఆయన మాట్లాడడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 3 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసి వేశారని, విద్య రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వైన్ షాపులు, బెల్టు షాపులు పెంచి ఆదాయాన్ని పెంచుకుంటున్నారని ఆరోపించారు. పరీక్షలు కాన్సిల్ అవ్వడం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు చెడ్డ పేరు రావద్దని ఆ అమ్మాయి క్యారెక్టర్ బద్నాం చేసిందని అన్నారు. సీఎం తన కూతురు అయితే అలానే చేస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణలో నిరంకుశ పాలనను రాహుల్ గాంధీ అంతం చేస్తామని హామీ ఇచ్చారని, అందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

యువత ఉద్యోగ కల్పనకు కృషిచేస్తా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్

హుజూరాబాద్ నియోజకవర్గంలో మండలానికో స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. తెలంగాణ జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు ప్రొఫెసర్ కోదండరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస్, జగ్గారెడ్డి, బొనగాని రవీందర్, డి. వెంకట మల్లయ్య, అరికిల్ల స్రవంతి, మెరె గణేష్, జిల్లా నాయకులు సతీష్ యాదవ్, కనకం కుమారస్వామి, జావీద్ పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు



మాట్లాడుతున్న రూరల్ ఏసీపీ

నవతెలంగాణ - తిమ్మాపూర్

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో రాజీవ్ రహదారి నుండి బొద్రాయి వరకు సాయుధబలగాలు కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రాజకీయ నాయకులు ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లతో గాని, కుల సంఘాలతో గాని ప్రమాణాలు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్లు వితిన్ సింగ్, అబయ్ సింగ్, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి, మనకొండూర్ సీఐ రాజ్‌కుమార్, రూరల్ సీఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి సీఐ రవీందర్, ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్‌రెడ్డితోపాటు రూరల్ డివిజన్‌కు చెందిన పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

గొల్లకురుమలకు బీజేపీ తీవ్ర అన్యాయం

- ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి
- యాదవ సంఘం మల్లాపూర్ మండల అధ్యక్షుడు గంగరాజాం

నవతెలంగాణ-మల్లాపూర్

గొల్లకురుమలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందని అఖిలభారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంఘ గంగరాజాం అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ వేములవాడ అభ్యర్థిగా తుల ఉమాను ప్రకటించి, చివరి నిమిషంలో బి ఫామ్ ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. గొల్ల కురుమలకు బీజేపీ అన్యాయం చేసిందని, తుల ఉమా ఏ నిర్ణయం తీసుకున్నా అఖిల భారతీయ యాదవ సంఘం తరుపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. బీజేపీ యాదవుల మనోభావాలతో చెలగాటం ఆడడం సరైన పద్ధతి కాదని అన్నారు. బీజేపీ దొరల కోసం పని చేస్తోందని, బీసీ ముఖ్యమంత్రి అని ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీకి సరైన గుణపాఠం చెప్పాలని యాదవులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిల భారతీయ యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌యాదవ్, మల్లాపూర్ సంఘం గౌరవ అధ్యక్షుడు వేల్పుల రాజగంగారాం, మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు బజారు మదన్, దానవేణి నరేష్, శంబు అనిల్, ఎదుర్ల మధు, ఎదుర్ల మల్లేష్, ఎదుర్ల సోమయ్య, ఒక్కు తిరుపతి, ఎదుర్ల మహేందర్, శంబు మల్లేష్, అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గంగరాజాం

కళోత్సవాల్లో విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-రాయికల్




మండలంలోని కేజీబీవీ ఉప్పుమడుగులో 9వ తరగతి చదువుతున్న జె.సాహిత్య కళా నైపుణ్యం విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించి, రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. డప్పు వాయిద్యంలో కె.తనుశ్రీ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి సాధించింది. వారిని పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్. శోభారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుల పూజలు

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలోని సీతరామస్వామి ఆలయంలో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ రెండో సారి విజయం సాధించాలని వేడుకున్నారు. అనంతరం ధర్మాజీపేట్, ఆల్యానాయక్ తాండ, కైరిగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.


పూజలో పాల్గొన్న బీఆర్ఎస్‌నాయకులు

ఆది శ్రీనివాస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని విలయతాబాద్, కాచారం, భీమారం మండలంలోని గోవిందారం ,వెంకట్రావుపేట గ్రామాల్లో కాంగ్రెస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తోకల నరసయ్య, ఉరుమళ్ళ లక్ష్మీనరసయ్య, జంగంపల్లి విజయ్, నాగరాజు పాల్గొన్నారు.


ఓటర్లతో మాట్లాడుతున్న ఆది శ్రీను

ఇంటింటికీ మేడిపల్లి సత్యం ప్రచారం

నవతెలంగాణ- మల్యాల

మల్యాల మండలం మ్యాడం పల్లి, తక్కల్లపెల్లి, లంబాడిపల్లి, తాటిపెల్లి గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, నరసింహారెడ్డి, వెంకన్న, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, శనగరం తిరుపతి, సతీష్‌రెడ్డి వినయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ -మెట్‌పల్లి

బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ కుమార్‌కు మద్దతుగా శనివారం మెట్‌పల్లి పట్టణంలోని వేల్పుల్ల రోడ్డులో మైనార్టీ నాయకుడు ఖుతుబోద్దీన్ పాషా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బర్లా అర్జున్ ,నల్ల మహేష్ ,తాళ్ల పెల్లి సుమన్, జట్టి మారుతి,బర్ల రాజు, బర్ల ప్రశాంత్ ,లింగంపల్లి ప్రణీత్ పాల్గొన్నారు.

గుల్లకోటలో బిఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -ఎండపల్లి :మండలంలోని గుల్లకోట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ చొప్పదండి బుచ్చి లింగం, గౌరి చిరంజీవి, ముంజ మొగిలి, నారాయణ, సుంచు మల్లేష్, దామోదర్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

చంద్ర మోహన్ మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రముఖ విలక్షణ నటుడు, హీరో చంద్రమోహన్ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ జగిత్యాల ఆధ్వర్యంలో చంద్ర మోహన్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూసారపు శ్రీనివాస్‌గౌడ్, ఎలుగందుల రవి, బోనగిరి దేవయ్య, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, ఓదెల గంగాధర్, అభి, బండారి వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్యామ్ సుందర్, మాడిశెట్టి శ్రీనివాస్, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, బద్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో కొప్పుల ప్రజా ఆశీర్వాద యాత్ర


బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

నవతెలంగాణ -ఎండపల్లి

మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రను బీఆర్ఎస్ ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శనివారం నిర్వహించారు. అనంతరం బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు ప్రమోద్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నేత

మండలంలోని పాతగూడూరు బీజేపీ సీనియర్ నాయకుడు పొనుగోటి యుగంధర్‌రావు తన అనుచరులతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కొప్పుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

చల్మెడ ప్రచారం

నవతెలంగాణ -మేడిపల్లి

భీమారం మండలంలోని రంగాపూర్, విలాయతాబాద్, కాచారం, వెంకట్రావుపేట, రాగోజీపేట, ఒడ్డెడు, భీమారం గ్రామాల్లో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు సత్తి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య-ఆది రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాగర్, సర్పంచ్ లక్ష్మీరాజరెడ్డి, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి క్రిస్టోఫర్ తిలక్

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. మండల కేంద్రంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో మూడు మండలాల శిక్షణ తరగతులను వారు శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, వీర్నపల్లి అధ్యక్షుడు భూత శ్రీనివాస్, గంభీరావుపేట అధ్యక్షుడు ఎండి అమీద్, జిల్లా నాయకులు షేక్ గౌస్, లింగంగౌడ్, గిరిధర్‌రెడ్డి, పసుల కృష్ణ, రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

అక్రమ మద్యం తరలింపుపై చర్యలు


పట్టుబడిన మద్యం

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల, మెట్‌పల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్‌లో మద్యం, గుడుంబా, బెల్లం అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అబ్కారీ సీఐ రాధా తెలిపారు. కోరుట్ల డివిజన్‌లో 129 కేసులు నమోదు చేశామని, 25 మందిని అరెస్ట్ చేసి, 958 లీటర్ల గుడుంబా పట్టుకున్నామన్నారు. 395 కిలోల బెల్లం, 02 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశామని, 180 లీటర్ల మద్యం, 67940 లీటర్ల బెల్లం పానకం స్వాధీన పరుచుకుని, 29 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని పేర్కొన్నారు.

అభివృద్ధికి ఓటెయ్యండి..

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-రుద్రంగి:బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యండి అని బీఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రుద్రంగి మండలంలోని మానాల గ్రామంలో నిర్వహి ంచిన ప్రచారంలో పాల్గొని ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు దెగవత్ తిరుపతి, వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య, కమ్మర్పల్లి జడ్పీటీసీ రాజగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బాధనవేణి రాజారాం, ఎంపీటీసీ గుగులోత్ గంగి బాయి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశమైన వినోద్ కుమార్..

నవతెలంగాణ- వేములవాడ

బిఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్, రూరల్ మండలాల పోలింగ్ బూత్ బీఆర్ఎస్ ఇన్‌చార్జిలతో వినోద్‌కుమార్ సమావేశం నిర్వహించారు. పోలింగ్ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు,జడ్పీటీసీ మెంబర్లు రవి, ఆశావాణి-తిరుపతి, ఎంపీపీలు వజ్రవ్వ బాబు, మల్లేశం, సెస్ డైరెక్టర్లు హరిచరన్ రావు, దేవ రాజం, పార్టీ మండల అధ్యక్షులు రవి, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప సభకు తరలి వెళ్లిన నాయకులు



నవతెలంగాణ- మల్యాల

హైదరాబాద్‌లో జరిగిన 'మాదిగల విశ్వరూప మహాసభకు మల్యాల మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నాలువల సంజీవ్, కో కన్వీనర్ ముప్పారపు రవీందర్, చొప్పదండి నియోజకవర్గ నాయకులు మ్యాక లక్ష్మణ్ తరలి వెళ్లారు.

జడ్పీటీసీ ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ ఎల్సాని మోహన్ కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మామిండ్ల తిరుపతి బాబు, మాజీ యూత్ మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పొన్నాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

c m y k